తెలుగు సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: నందమూరి కల్చరల్ యూత్ ఆధ్వర్యంలో ఉగాది శుభాకాంక్షలతో తెలుగు సంవత్సరం నూతన క్యాలెండర్లను తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నందమూరి ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు చింతకాయల రాంబాబు, అధ్యక్షులు విశ్వానాధుని శ్రీను, యూత్ కో ఆర్డినేటర్ గదుల అచ్చిబాబు, నూకరాజు, శ్రీను, పదాల సత్తిబాబు, మేడిశెట్టి దివాణం నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

కశింకోటలో ఘోర ప్రమాదం

12ఏళ్ల బాలుడు మృతి
డ్రైవర్ మద్యం సేవించి ఉండటమే ప్రమాదానికి కారణమా?

విశాలాంధ్ర - కశింకోట: జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. కొన్ని ప్రమాదాలు మితిమీరిన వేగం అయితే.. కొన్ని ప్రమాదాలు మద్యం త్రాగిన మత్తులో వాహనాలను నడపడమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి నుండి యలమంచిలి వైపు వస్తున్న అవంతి కాలేజీ బస్సు రోడ్డు పక్కన ఉన్న టిఫిన్ స్టాల్ బండిని ఢీకొంది. 12 ఏళ్ల బాలుడు మృతి చెందగా మూడు ద్విచక్ర వాహనాలు నుజ్జునుజ్జు అయ్యాయి. గాయపడిన వారిని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ బస్సు మాకవరపాలెం మండలంలోని అవంతి కాలేజీకి వెళ్ళవలసి ఉండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో టిఫిన్ స్టాల్ నిర్వహిస్తున్న గొల్లవిల్లి గోవింద, గొల్లవిల్లి రమణమ్మ, గోన్నాబత్తుల లక్ష్మీలను అవంతి కళాశాలకు చెందిన బస్సు ఢీకొంది. అదే సమయంలో పెందుర్తి నుండి పిఠాపురం వెళ్తున్న ముస్లిం కుటుంబం మార్గమధ్యలో టిఫిన్‌కు ఆగి టిఫిన్ చేస్తుండగా ప్రమాదంలో గౌస్ (12) అనే బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మూడు బైక్‌లు, ఒక కారు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదానికి కారణాలు పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది. డ్రైవర్ తప్పిదమా మరే ఇతర కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు. బాలుడు మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

రామ్‌కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - పరవాడ: జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ శ్రీ రాజరాజేశ్వరి దేవాలయ ప్రాంగణంలో రామ్ కీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని పరవాడ డి.ఎస్.పి కె.వి.సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎండ తీవ్రత పెరుగుతున్నందున చలివేంద్రాల ఏర్పాటు చాలా అవసరమని, నిత్యం వందలాదిమంది విశాఖ ఫార్మాసిటీ మీదుగా ప్రయాణం సాగిస్తున్నారని వారికి చల్లని మజ్జిగ, మంచినీరు అందజేయడం వలన వడదెబ్బకు గురి కాకుండా ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ డి.జి.ఎం గిరిధర్ బక్షి మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప ఎండవేడి ఎక్కువగా ఉన్నప్పుడు ప్రయాణాలు చేయవద్దని ఒకవేళ ప్రయాణం చేయవలసి వస్తే పొట్ట నిండుగా నీటిని త్రాగడమే కాకుండా మంచినీటిని కూడా వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ లైజనింగ్ అధికారి పి.రాఘవరెడ్డి, రామ్‌కి ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కే.శ్రీకాంత్ విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - చీడికాడ: రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీని గెలిపించాలని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్ల అనురాధ అన్నారు. మండలంలోని అర్జునగిరి, తురువోలు, చుక్కపల్లి, చెట్టుపల్లి, పెదగోగడ గ్రామాలలో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం నిధులు ఉన్నా రాష్ట్ర అభివృద్ధి చేయలేదన్నారు. ఎమ్మెల్యేగా తమను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపిస్తే కేంద్ర, రాష్ట్ర విశాఖ డెయిరీ నిధులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అనకాపల్లికి వచ్చిన వారం రోజుల్లోనే గందరగోళం సృష్టించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు, ఎంపీపీ కూరచా జయమ్మ, నారాయణమూర్తి, లాలం జానకిరామ్, విశాఖ డెయిరీ డైరెక్టర్ శిరంరెడ్డి సూర్యనారాయణ, సర్పంచ్ బోదల ఉమా, మజ్జి దేవానంద్, దర్మిశెట్టి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

జన్నవరం పాఠశాలకు లయన్స్ క్లబ్ వితరణ

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని జన్నవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు విశాఖపట్నం, లయన్స్ క్లబ్ వారు సహకారం అందించారు. రూ.50,000లు విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్, రూ.20,000లు విలువ గల సైకిల్స్, స్పోర్ట్స్ మెటీరియల్‌ను శుక్రవారం పాఠశాలకు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులైన దుర్గాప్రసాద్ (మేనేజింగ్ డైరెక్టర్ లైన్స్ క్లబ్ బ్లడ్ బ్యాంక్), కార్యదర్శి వెంకటరమణ, మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, అశోక్ అగర్వాల్, ప్రధానోపాధ్యాయులు వి.వి.కె.పద్మావతి, గ్రామ సర్పంచ్ కోసం సన్యాసిరావు, చైర్మన్ మరిసా ఈశ్వరమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో క్లస్టర్-4 పరిధి నాయకులతో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, కంకి పాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, ఈగల సూర్యనారాయణ, చింతకాయల రాంబాబు, ఉరుకుట్ల వెంకటరమణ, కురందాసు శివ, జూరెడ్డి ప్రసాద్, పల్లా విలియం కేరి, మలిపెద్ది వెంకట రమణ, లెక్కల గోవింద నాయుడు, పిన్నింటి సూరిబాబు, వేములపూడి అప్పారావు, దంతులూరు నాగు, గిరిధర్, ఎల్లపు సతీష్, దువ్వ శ్రీను, దొంగల శ్రీనివాస్, బత్తిన అచ్చిరాజు, భీమిరెడ్డి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఏఎల్ పురం హై స్కూల్‌ను సందర్శించిన డిప్యూటీ డీఈఓ

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం ఏఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎలమంచిలి డివిజన్ డిప్యూటీ డీఈఓ అప్పారావు ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న టోఫిల్ పరీక్షను, అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని, పాఠశాల వాతావరణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు చేశారు. డిప్యూటీ డీఈఓ అప్పారావు మొట్టమొదటిసారిగా తమ పాఠశాలకు విచ్చేసినందున ప్రధానోపాధ్యాయులు నాగభూషణం పాఠశాల సిబ్బంది డిప్యూటీ డీఈవోను దుశ్శాలువాలతో సత్కరించి సన్మానించారు.

ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనాలకు జరిమానా

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో నాగవరం జంక్షన్ దగ్గర వాహన తనిఖీలు చేసి, ఓవర్ లోడ్‌తో వెళ్తున్న 9 టిప్పర్లపైన సుమారు 5,51,110/- ఫైన్ వేశారు. వాహనదారులు ఓవర్ లోడ్‌తో వెళ్లకుండా ఉండాలని అదేవిధంగా ఎటువంటి యాక్సిడెంట్లకు గురికాకుండా ఉండాలని సదరు డ్రైవర్లకు సూచించారు. ప్రతి వాహనానికి స్పీడ్ కంట్రోల్ పెట్టుకొని వాహనాలు జాగ్రత్తగా నడపాలని అన్నారు. అదేవిధంగా మరొకసారి ఓవర్ లోడ్‌తో దొరికినట్లైతే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ఇంటర్ ఫలితాలలో విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ ఏఎన్ఎస్ జి.దొర బాబు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో పి.హర్షిక 421/440, ఈ.లావణ్య 415, పి.తేజస్విని 413, జి.వెంకటవాణి 401 మార్కులు సాధించగా ఒకేషనల్ కోర్సులో ఎస్‌కే షర్మిల 473/500, పి.జయశ్రీ 446, ఎస్.భవాని 436, ఎల్.శ్యామల 435, ద్వితీయ సంవత్సరం బైపిసి భాగంలో డి.రామ్ చరణ్ 837/1000, ఎంపీసీ విభాగంలో వై.మోహన్ 853/1000, పి.సింహాద్రి 842, ఒకేషనల్ విభాగంలో ఎస్.దుర్గ భవాని 980 /1000, ఏ.సూర్య కళ 975, సిహెచ్ ఝాన్సీ 971/1000 మార్కులు సాధించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ దొరబాబుతో పాటు బి. సునీల్ కుమార్, ప్రిన్సిపల్ వై.అప్పారావు, ఎం.రమ ఇతర అధ్యాపకులు అభినందించి పుష్పగుచ్ఛం అందజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

శ్రీ ప్రకాష్ విద్యార్థుల విజయభేరి

పాయకరావుపేట: ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. ఎం.పి.సి. ద్వితీయ సంవత్సరం నందు 1000 మార్కులకు గాను టి.వెన్నెల 982, డి.డి. సాయి శ్రీనివాస్ 980 మార్కులతో అగ్ర స్థానంలో నిలిచారు బై.పి.సి. ద్వితీయ సంవత్సరం నందు 1000 మార్కులకు గాను కే.లాస్య నందిని 979 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. ఎం.పి.సి. ప్రథమ సంవత్సరం నందు 470 మార్కులకు గాను డి.వి.ఎల్. సాయి నిహారిక 464, ఎస్. మేఘన 463 మార్కులతో అగ్ర స్థానంలో నిలవగా, బై.పి.సి ప్రథమ సంవత్సరం నందు 440 మార్కులకు గాను జి.వర్షిణి 428 మార్కులతో అగ్రస్థానం లో నిలిచారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం నందు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేతలు సి.హెచ్.వి.కే.నరసింహారావు, సి.హెచ్. విజయ్ ప్రకాష్ అభినందించారు.

శ్రీ ప్రజ్ఞ కళాశాల ప్రతిభ

యస్.రాయవరం: ఇంటర్మీడియట్ మార్చి-2024 సీనియర్ ఇంటర్ ఫలితాల్లో శ్రీ ప్రజ్ఞ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎంపిసి గ్రూపు నందు టి.స్వాతి (975/1000) మార్కులు సాధించింది. ఈమెను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది అభినందించారు. అత్యుత్తమ మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ తెలిపారు. జూనియర్ ఇంటర్ పరీక్షలలో కె.భవాని (447/470), సిహెచ్.దేవి (443/470), ఇ.సృజన (418/470), జి.తులసి లక్ష్మి (414/470), కె.అశ్విని (413/470), బైపీసీలో పి.సాయిశ్రీ (423/440), వి.విజయ జ్యోతి (415/440), సీనియర్ ఇంటర్ ఎంపిసిలో టి.స్వాతి (975/1000), వి.మాధురి (951/1000), బైపీసీలో బి.పూజిత (958/1000) ఫలితాల్లో ప్రతిభ కనపరచింది.

కైట్స్ ప్రభంజనం

అచ్యుతాపురం: ఇంటర్ ఫలితాల్లో కైట్స్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శనివారం ప్రకటించిన ఫలితాల్లో జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు ఎంపీసీలో పి.సుప్రియ రాష్ట్ర స్థాయి తృతీయ ర్యాంకు 465/470 (అనకాపల్లి జిల్లా ఫస్ట్), పి.నీలిమ 462/470, శ్రావణి 461/470 4), హరిణి 461/470, బైపీసీలో ప్రవల్లిక 423/440 (మండలం ఫస్ట్), సిఈసిలో సుజాత 428/500, ద్వితీయ సంవత్సరం నందు ఎంపీసీలో లక్ష్మి ప్రసన్న 964/1000, వై.భారతి 958/1000 మార్కులతో కైట్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. విద్యార్థులను కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, డైరెక్టర్స్ రెడ్డి గణేష్, విల్లూరి ప్రసాద్, అడిగర్ల శంకరరావు అభినందించారు.

ప్రజాగళం యాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నక్కపల్లి: ఈ నెల 14 ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన పాయకరావుపేటలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రజాగళం యాత్ర, రోడ్ షో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి అభ్యర్థిని వంగలపూడి అనిత కోరారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానికంగా వున్న తన నివాసం వద్ద టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్, ఉన్నతి, ప్రజల భవిష్యత్ కోసం ప్రజలంతా కంకణం కట్టుకుని ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కోరారు.

కాలి బూడిదైన జన్నవరం కొత్తూరు

సుమారు 15 లక్షలు పైగా ఆస్తి నష్టం

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని జన్నవరం కొత్తూరు గ్రామంలో శుక్రవారం ఉదయం సంభవించిన పెను అగ్ని ప్రమాదంలో వరి కుప్పలు, మేకలు, పశువులు కాలి బూడిద అయ్యాయి. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. చోడవరం అగ్ని మాపక శకటం తో బాటు, అనకాపల్లి నుండి కూడా అగ్ని మాపక శకటం రావడంతో అతి భారీ ప్రమాదం తప్పినట్లు అయ్యింది. ఈ ప్రమాదంలో సుమారు 16 మంది తీవ్రంగా నష్టపోయినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. వాటిలో తుల్లి రాజబాబు, తుల్లి సురేష్, తుల్లి బాబూరావు, చిట్టిబాబు, దేముడు, పల్లా నూకరాజు, పత్రి నాగేష్, తుల్లి అప్పారావు వగైరా వున్నారు. స్థానిక రెవెన్యూ అధికారి వెంకట గిరి, అధికారులు ప్రమాద స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు.

జిజె పురంలో

మండలంలోని జి.జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో రూ.1,50,000లు వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు అగ్ని మాపక అధికారి బి.వి.రామస్వామి తెలిపారు. ఈ ప్రమాదంలో బండారు వి.సత్యనారా యణ, రెడ్డి చిన్నమనాయుడు, పెంటకోట పరమేశ్వరరావు, బండారు పైడి నాయుడులు నష్టపోయినట్లు అధికారులు తెలియజేసారు.

కొంగసింగిలో 9 మంది వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలంలో వాలంటీర్లుగా విధులు నిర్వహిస్తున్న వారు రాజీనామాలు పరంపర కొనసాగుతూనే ఉంది. శుక్రవారం కొంగ సింగి గ్రామానికి చెందిన 9 మంది గ్రామ వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు పంచాయతీ కార్యాలయంలో రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ వెలువడినప్పటి నుండి ప్రతిపక్ష పార్టీలు తమను ప్రజాసేవ చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దీంతో తామందరం మూకుమ్మడిగా రాజీనామాలు చేసినట్లు వారు తెలియజేశారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో నక్కపల్లి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో గల ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన ఈ మజ్జిగ చలివేంద్రం కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కక్కిరాల సురేష్ ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికులకు ఈ మజ్జిగ చలివేంద్రం ఎంతో ఉపయోగ పడింది. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు నున్న విశ్వేశ్వరరావు, కొత్త రాము, నవర నూకరాజు శర్మ, నున్న కాశీ విశ్వనాథ్, బండారు రాజేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కొత్త సందీప్‌లు ఉన్నారు.

వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పెంటకోట, రాజవరం గ్రామాలకు చెందిన 37 మంది వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో కే.స్వప్నకు అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో నిస్వార్థమైన సేవలు చేశామని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు వాలంటీర్ల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్నారని తెలిపారు. వాలంటీర్లుగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

ఉపాధి కూలీలకి మౌలిక సదుపాయాలు కల్పించండి

విశాలాంధ్ర - మాకవరపాలెం: జంగాలపల్లి, పిపి అగ్రహారం గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో చంద్రరావు సందర్శించారు. వేతనపరులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు మస్తర్లు తనిఖీ చేసి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసారు. తాగునీటి సమస్య లేకుండా టెంట్లు వేయాలని అన్నారు. వేతనదారులకు ఎంత వేతనం అందుతుందో అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందించాలని వీఆర్పీకి సూచించారు.

చూడి నిలవని పశువులకు ప్రత్యేక వైద్య శిబిరాలు

విశాలాంధ్ర - కే.కోటపాడు: చూడి నిలవని పాడిపశువులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఉత్తరాంధ్ర అంతటా నిర్వహిస్తామని విశాఖ డెయిరి జీఎం ఏవీఎస్ ప్రసాద్ తెలిపారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో గల విశాఖ డెయిరీ పాల కేంద్రం వద్ద చూడి నిలవని పాడిపశువులకు వైద్య శిబిరం నిర్వహించారు. 64 పశువులకు విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డెయిరి ఏజీఎం డాక్టర్ పాండ్యరాజన్, డాక్టర్ హరినారాయణ, డెయిరి డైరెక్టర్ సుందరపు గంగాధర్, సొసైటీ అధ్యక్షులు కొమార వెంకట రమణ, మాజీ అధ్యక్షుడు ఎర్రి నాయుడు, నాగ అప్పారావు పాల్గొన్నారు.

వైసీపీకి భారీ షాక్

విశాలంధ్ర-అచ్యుతాపురం: వైసిపి నుండి జనసేనలోకి వలసలు కొనసాగుతున్నాయి . రాంబిల్లి మండలానికి చెందిన కొత్తూరు అధికార పార్టీ ఎంపీటీసీ , దిమిలి గ్రామ సీనియర్ నాయకులు అధికార పార్టీకి గుడ్ బై చెప్పి జనసేన తీర్థం పుచ్చుకున్నారు . శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు . ఎమ్మెల్యే కన్నబాబురాజుపై విసిగి చెందిన వీరు అతి తొందరలో అనుచర వర్గాలను జనసేన పార్టీలోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికలలో సుందరపు విజయ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలి పించుకుంటామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ద్వారపురెడ్డి బాపు (బాబ్జి), సీతపాలెం బుజ్జి, బొడ్డేటి భాస్కరరావు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి డ్రీమ్స్ నాయుడు, సీనియర్ నాయకులు పైల రామునాయుడు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రానికి పూర్వ వైభవం : పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్

విశాలాంధ్ర-మాకవరపాలెం: మండలం తూటిపాలలో శంఖారావం కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే రాష్ట్రానికి పూర్వవైభవం వస్తుందని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేయబోయే సూపర్ సిక్స్ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలను మహిళలకు వివరిస్తూ మహాశక్తి పథకం కింద వర్తించే,మహిళలకు జిల్లాలో ఎక్కడికి వెళ్లినా ఉచిత బస్సు ప్రయాణం 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తారని అన్నారు. తల్లికి వందనం పథకం ఇంటిలో చదువుకున్న ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి 15 వేల రూపాయలు దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తారని అన్నారు. అంతేకాకుండా నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తూ జాబు వచ్చేవరకు నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు. ప్రతి రైతుకు ఏటా 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఆర్ వై పాత్రుడు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మండల టిడిపి ఉపాధ్యక్షుడు చిరంజీవి ,తూటిపాల సర్పంచ్ శీరంరెడ్డి సత్యవతి టిడిపి మండల సమన్వయ కమిటీ సభ్యులు శీరంరెడ్డి రమణబాబు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోవింద రాష్ట్ర తెలుగు యువత సెక్రటరీ స్వామి,జెడ్ గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ, జమీందారు, బిజెపి నాయకులు సారధి తూటిపాల గ్రామ కమిటీ ప్రెసిడెంట్ దేవాడ నాయుడు ఉపసర్పంచ్ రాజుబాబు, దాలినాయుడు,తాతీలు, తాతబ్బాయి,రామారావు,వబ్బలరెడ్డి రాజబాబు రమణ,రాజులు నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు మత్రి నాయుడు రావన్నపాలెం మాజీ సర్పంచ్ తాతబాబు మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము రాచపల్లి టిడిపి నాయకులు జమీందారు జోగిపాత్రుడు, బూరుగుపాలెం టిడిపి నాయకులు గణేష్, టిడిపి జనసేన బిజెపి నాయకులు,తుటిపాల టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాత

విశాలాంధ్ర-నక్కపల్లి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గపు ఎన్నికల రిటర్నింగ్ కే. గీతాంజలి ఆధ్వర్యంలో నక్కపల్లి గ్రామంతో పాటు మండలం లోని రాజయ్యపేట సచివాలయం పరిధిలో ఓటు మన జన్మ హక్కు అనే నినాదంతో ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ వారి ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్యపరచడానికి కనకదుర్గ కళాజాతర బృందం %ాంఎజుబుా% సంస్థ ద్వారా నిర్వహించిన కార్యక్రమం పలువురుని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓటర్లను ఉద్దేశించి కళాకారులు ఓటు యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేయించుకోవాలని బుర్రకథ ద్వారా తెలియజేశారు. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ నిలబడటానికి ఓటే ప్రధాన ఆయుధమని తెలియజేశారు. అంతేకాక పోలింగ్ జరిగే రోజు 13.5.2024 న ప్రతి ఓటర్ కూడా ఓటింగ్ లొ కచ్చితంగా పాల్గొనాలని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కూడా తెలియజేశారు. జాబితాలో పేర్లు తదితర వివరాలు తెలుసుకోవడానికి 1950 నెంబరుకు కాల్ చేయవచ్చని సూచించారు. ఇదిలా ఉండగా జలమే మూలం జగత్ సృష్టి లో అనే నినాదం తో త్రాగునీరు ఉపయోగం సేవ్ వాటర్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఉషాదేవి, సీ సీ లు, వి ఓ ఏ లు. స్థానిక ఎస్‌హెచ్‌జి మహిళలు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-పాయకరావుపేట : రానున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు లకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పట్టణంలో వైసీపీ నాయ కులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, పట్టణ అధ్యక్షులు ధనిశెట్టి సత్య మహేష్, పిరాధి రాజు, కేసనకుర్తి సత్తిబాబు, నెలపర్తి నాగరాజు, కంచర్ల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ లో ఏబీఎన్ విద్యార్థుల విశేష ప్రతిభ

విశాలాంధ్ర-నర్సీపట్నం : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఏబీఎన్ జూనియర్ కళాశాల ఒకేషనల్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ప్రజల సంవత్సరం బైపిసి విభాగంలో కే.కామాక్షి 418/440, సిహెచ్ వెంకట్ 375, ఎం.రమ్య 373, పి వీఎస్ భార్గవి 349 మార్కులు సాధించగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి చంద్ర తేజస్విని 979 /1000, బి. భార్గవి 951,బి.దుర్గ గణేష్ 935 మార్కులు సాధించారు. అదే విధంగా ప్రథమ సంవత్సరం ఒకేషనల్ కోర్సు వెటర్నరీ విభాగంలో ఈ. జాహ్నవి 484/500, జి. చిన్ని 475, పి.లహరి 455, పి రామలక్ష్మి 455 మార్కులు సాధించగా, ద్వితీయ సంవత్సరంలో బి. లీలామంగవతి 914 /1000, ఎస్ చంద్రకళ 902 మార్కులు సాధించి కళాశాలకు పేరు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా అత్యధికమార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ అంకం రెడ్డి గిరిబాబు, ప్రిన్సిపాల్ లు శ్రీనివాస్, రామకృష్ణ ఇతర అధ్యాపకులు అభినందించారు.

కృష్ణ దేవి పేట ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల ప్రతిభ

కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీహరి

విశాలాంధ్ర- గొలుగొండ: గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీహరి తెలిపారు మొదటి సంవత్సరం విద్యార్థులు 98 మంది పరీక్షలు రాయిగా 28 మంది ఉత్తీర్ణత సాధించారని వీరిలో అత్యధికంగా ఎంపీసీలో గొంప తిరుమల వర లోవ శంకర్ 470 మార్కులు గాను 436 మార్కులు సాధించగా బైపీసీలో 440 గాను గొంప నీలిమ396 మార్కులు సాధించారన్నారు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 951 మార్కులతో ఎంపీసీలో ఆర్ భారతి ప్రథమ స్థానం అదేవిధంగా 949 మార్కులతో ఎస్ మనీషా ఎంపీసీలో ద్వితీయ స్థానం సాధించారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు మొదటి సంవత్సరం విద్యార్థులు 28.57% కాగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 68 . 22% ఉత్తీర్ణత అయ్యారని ప్రిన్సిపల్ శ్రీహరి తెలియజేశారు

ఇంటర్ ప్రథమ,ద్వితీయ ఫలితాలలో రిషి జూనియర్ కాలేజ్ ప్రభంజనం

విశాలాంధ్ర-నర్సీపట్నం: ఇంటర్ బోర్డు ప్రకటించిన ప్రథమ,ద్వితీయ ఫలితాలలో స్థానిక నర్సీపట్నం రిషి జూనియర్ కళాశాల అత్యుత్తమ ఫలితాలను సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కె. దుర్గా గాయత్రి 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ సాధించగా, బైపిసిలో యూ. ప్రణతి 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ స్థానంలో నిలిచింది. ఇంటర్ ద్వితీయ సంత్సర ఫలితాలలో ఎంపీసీలో బి. ఎస్. సాత్విక 1000 గాను 989 సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం సాధించింది. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను రిషి కళాశాల కరస్పాండెంట్ కె .సతీష్ అభినందించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు తీసుకొని నాణ్యమైన విద్యను అందించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాయుడు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ ఆదర్శ ప్రతిభా పదర్శన

విశాలాంధ్ర-యస్. రాయవరం: :ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితా ల్లో శ్రీ ఆదర్శ జూని యర్ కళాశాల ప్రతిభ కనపరచింది. కరస్పాండెంట్ నల్లపరాజు సీతారామరాజు మాట్లాడుతూ... ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్. పూజిత ఎంపిసిలో 470 గాను 460 మార్కులు, జి. పూజిత ఎంపిసిలో 470 గాను 459 మార్కులు వచ్చాయి. ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న జి. సౌజన్య ఎంపిసిలో 1000 గాను 983 మార్కులు, జి. ఝాన్సీ ఎంపిసిలో 1000 గాను 973 మార్కులు, జి. లకిత బైపిసీ లో 1000 గాను 959 మార్కులు రావడం తో పాటు మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

ప్రశాంతంగా టోఫెల్ జూనియర్ పరీక్షలు

విశాలాంధ్ర-మాకవర పాలెం : టోఫెల్ జూనియర్ పరీక్షలు ఈరోజు మండలంలో ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు ఎంఈఓ 2 శ్రీ పి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ వారు నిర్వహించే ఈ టోఫెల్ జూనియర్ పరీక్షలు మండలంలోని ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. స్మార్ట్ టీవీలు మరియు ఐఎఫ్ బి ల ద్వారా ఈ పరీక్షకు సంబంధించిన ఆడియోలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వినిపించారని అన్నారు . ఈ పరీక్షలకు సంబంధించిన మూల్యాంకనము అతి త్వరలోనే నిర్వహిస్తారని అత్యధిక స్కోరు సాధించిన విద్యార్థులు మరియు ఆ ఉపాధ్యాయులను ప్రిన్సెటన్ యూనివర్సిటీకి తీసుకువెళ్తారని చెప్పారు. తూటిపాల పాఠశాలలో పదిహేను మంది విద్యార్థులు ఈ టోఫల్ జూనియర్ పరీక్షలకు హాజరయ్యారని ప్రధానోపాధ్యాయులు కే రాము చెప్పారు.

ఇంటర్లో ధర్మవరం విద్యార్థుల ఫలితాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ధర్మవరం హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్(మహిళా జూనియర్ కళాశాల) లో ఇంటర్మీడియట్ లో ద్వితీయ సంవత్సరంలో ముగ్గురు విద్యార్థులు పరీక్షలు హాజరవ్వగా అందులో ఇద్దరు విద్యార్థినిలు ఉత్తీర్ణులు అయినట్లు, అలాగే ప్రథమ సంవత్సరంలో 12 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా ఐదుగురు విద్యార్థినిలు ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం బి ఉమామహేశ్వరరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలలో కోరుకొండ లక్ష్మి (మామిడిపల్లి) బైపీసీ లో 662 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో బూరాడ చాందిని (పోతనాపల్లి) 352 మార్కులు సాధించారన్నారు. అలాగే బైపీసీ గ్రూపులో కొక్కెర పూజిత(గోపాలపల్లి) 324 మార్కులు సాధించినట్లు తెలిపారు. పదో తరగతి వరకూ తెలుగు మీడియంలో చదివి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ ఆంగ్ల మాధ్యమంలో 324 మార్కులు సాధించిన కొక్కెర పూజితను, అలాగే ఎంపీసిలో 352 మార్కులు సాధించిన బూరాడ చాందినిని, అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 662 మార్కులు సాధించిన కోరుకొండ లక్ష్మి, 649 మార్కులు సాధించిన చలుమూరి బానులను ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు అభినందించారు.

5 లక్షల 59 వేల ఐదు వందల రూపాయలు నగదు సీజ్

విశాలాంధ్ర-బొబ్బిలి : రాబోయే సాధారణ ఎన్నికలు 2024 గైడ్లైన్స్ ప్రకారం ఏ వ్యక్తి అయినా 50 వేలకు మించి నగదు పట్టుకుని ప్రయాణించడం నేరం ని . జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బొబ్బిలి డీఎస్పీ పి శ్రీనివాసరావు , సిఐ ఎమ్ నాగేశ్వర రావు ,ఎస్సై లోవరాజు , సిబ్బందితో పట్టణం పాత బొబ్బిలి జంక్షన్ వద్ద గల చెక్ పోస్ట్ దగ్గర నిన్న రాత్రి నాకాబందీ చేయుచుండగా ముగ్గురు వేరు వేరు వ్యక్తులు వద్ద ఐదు లక్షల 59 వేల 500 రూపాయలు నగదు అనుమతి లేకుండా పట్టుకొని ప్రయాణిస్తుండగా వారి వద్ద నుండి ఆ నగదు పట్టుకొని మధ్యవర్తుల సమక్షం లో సీజ్ చేసి తదుపరి చర్యలు నిమిత్తం జడ్పీ సీఈవో కి నివేదిక పంపించినట్లు విలేకరులకు తెలిపారు.

బీసీల అభ్యున్నతకై కృషి చేస్తున్నది టిడిపియే

రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని సింగరాయి గ్రామంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ అధ్యక్షతన గ్రామ టిడిపి నాయకుడు నిరుజోగి అమ్మతల్లి నాయుడు సారధ్యంలో ఏర్పాటుచేసిన జయహెూ బిసి సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ వైఎస్ జగన్ నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసి బీసీలను తుంగలో తొక్కారన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో అన్ని వర్గాల బీసీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలను అందజేసిన గనత టిడిపికే దక్కుతుందన్నారు. అలాగే బీసీలకు ప్రత్యేక చట్టం ద్వారా రక్షణ కల్పించే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం కావున అర్హులైన అందరికీ 50 ఏళ్లకే పింఛన్ పథకం రూ.4వేలు చేస్తున్నారని, వికలాంగులకు రూ.6 పెంచి ఇచ్చేందుకు చంద్రబాబు నిర్ణయించారని, అలాగే మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అమ్మకు వందనం ఉచిత బస్సు ప్రయాణం మహిళ నిధి ద్వారా ప్రతి ఆడపిల్లకు రూ.1500లు చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలంటే శృంగవరపుకోట ఎమ్మెల్యేగా కోళ్ల లలిత కుమారిని, విశాఖ పార్లమెంటు ఎంపీగా శ్రీ భరత్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి అప్పారావు, నాయకులు, గోగాడ జగన్నాథం నాయుడు, నిరుజోగి నారాయణ మూర్తి,దుల్ల వెంకటరమణ, వేచలపు జగ్గు బాబు, గోకేడ నాగభూషణం,నిరజోగి దాలి నాయుడు రంభ శంకరరావు, సేనాపతి అప్పారావు, గణేష్, కొప్పల అప్పారావు, జొన్నపల్లి సత్తిబాబు భోజంకి మహేష్, లక్ష్మణరావు, గోకాడ అచ్చం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే బిసి బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో సత్తాచాటారు. 80 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోహిణి వెల్లడించారు. ఎంపీసీ గ్రూపులో ఎం వర్షిత 1000 మార్కులకి 979 మార్కులు సాధించారు. అలాగే ఎస్ వాణి ఎంపీసీలో 976 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రమా మోహిణి అభినందించారు. అలాగే నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో బర్ల లలిత 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి సేట్ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ వెల్లడించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 209 మంది హాజరు కాగా 120 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఓకేషన్ లో జి పుష్పాంజలికి 1000 మార్కులకి 971 వచ్చాయి. అలాగే ఎం జ్యోతి 958 మార్కులు, శ్రీకన్యకు 958 మార్కులు సాధించింది. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో ఎ సోమేంద్రకు 910, జి వెంకటరమణ 880 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

గత సంవత్సరం కన్నా తగ్గిన ఉత్తీర్ణత

విశాలాంధ్ర-వంగర: మద్దువలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సరం గాను 110 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 23 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరం గాను 116 మంది విద్యార్థి విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా. 42 మంది విద్యార్థిని విద్యార్థులే ఉత్తీనులు అయినట్లు ప్రిన్సిపల్ నారాయణరావు తెలిపారు. మొదటి సంవత్సరం. ఎం.పీ.సీ గ్రూపులో సింహపు యేసు 391 మార్కులు సంపాదించి మొదటి స్థానంలో నిలిచారు. బూరాడ ప్రమీల. 375 మార్కులు సంపాదించి ద్వితీస్థానంలోనూ. ముళ్ళు మణికంఠ 353 మార్కులు సంపాదించి తృతీయ స్థానంలోనూ నిలిచారు. అలాగే మొదటి సంవత్సరంబైపిసి గ్రూప్ నుండి. ఆవు మేఘన 324 మార్కులు సంపాదించి మొదటి స్థానంలోనూ. మధ్య స్వాతి 303 మార్కుల సంపాదించి ద్వితీయ స్థానంలోనూ. చీకటిపల్లి రాణి 302 మార్కు సంబంధించి తృతీయ స్థానంలోనూ. అలాగే మొదటి సీఈసీ గ్రూపులో. కలిసేట్టి కిరణ్ కుమార్. 310 మార్కులు సంపాదించి మొదటి స్థానంలోనూ. నిలిచారు ఇంటర్ ద్వితీయ సమక్షంలో. ఎం.పీ.సీ గ్రూప్ నుండి పేనుబోతు శిరీష 955 మార్కులు సంపాదించి మొదటి స్థానం గాను. పారిశర్ల దేవి 931 మార్కులు సంపాదించి ద్వితీయ స్థానంలోనూ. కరణం పూజిత 923 మార్కులు సంప్రదించి తృతీయ స్థానంలోనూ నిలిచారు అలాగే బై.పి.సి.ద్వితీయ సంవత్సరంలో సానుబిల్లి జ్యోత్స్న 876 మార్కు సంప్రదించి మొదటి స్థానంలోనూ. పువ్వల దోలకదేవి 8 49 మార్కులు సంపాదించి ద్వితీయ స్థానంలోనూ జొన్నాడ రాము 835 మార్కుల సంప్రదించి తృతీయ స్థానంలోనూ అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో. సీ.ఈ.సీ గ్రూపు నుండి గుజ్జుల రమ్య 929 మార్కు సంప్రదించి మొదటి స్థానంలోనూ. జామి సుప్రియ 854 సంపాదించి ద్వితీయ స్థానంలోనూ. సైకు దుర్గాభవాని 844 మార్కులు సంపాదించి తృతీయ స్థానంలోనూ నిలిచారు.

ముందు చూపులేని నాయకుడి పాలనతో రాష్ట్రం అప్పులు పాలు

నిమ్మలవలస ఇంటింటి ప్రచారంలో కిమిడి



విశాలాంధ్ర-చీపురుపల్లి : ముందు చూపు పరిపాలన దక్షత ప్రణాళిక లేకపోవడం వల్లనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేత్తిందని చీపురుపల్లి నియోజకవర్గ ఎండీఏ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని నిమ్మలవలస గునిద్దాం గ్రామాలలో తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీ చేపట్టనున్న సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజలకు వివరి జగన్మోహన్ రెడ్డి స్వార్థ ప్రయోజనాల వలన రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఆయన అన్నారు ప్రస్తుతం అమలు జరుగుతున్న అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి అవివేకము పాలనా దక్షత లేకపోవడంతో రాష్ట్రం రాజధాని లేని రాష్ట్రం అయిం దని ఆయన అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవాలంటే అనుభవిజ్ఞుడైన పాలనా దక్షత కలిగిన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆయన అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమునకు రాష్ట్ర భవిష్యత్తునకు చంద్రబాబు నాయుడు ని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిమిడి రామ్ మల్లిక్ నాయుడు. తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి మండల శాఖ అధ్యక్షుడు రౌతు కామునాయుడు. ఆర్ ఇ సి ఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు. జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు. సేనాపతి శ్రీనివాసరావు. కెల్ల రామారావు మొగశాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలంలోని కొత్తపేట పంచా యతీలో శుక్రవారం ఓటర్లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ ఆధ్వర్యంలో ఎన్నికల విభాగం డీటీ మూర్తి, సిబ్బంది ఉపాధిహామీ పనులు చేపడుతున్న స్థానిక చెరువు వద్దకు వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకుంటామని ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

14న మొయిదలో విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలం మొయిద విజయరాంపురంలో ఈనెల 14న వైసిపి మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు వెల్లడించారు. విస్తృత సమావేశం నిర్వహించనున్న స్థలాన్ని శుక్రవారం మధ్యాహ్నం ఆయన పరిశీలించారు. సమావేశానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. స్థల పరిశీలనలో జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, నగరపంచాయతీ అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచి అట్టాడ కృష్ణ ఉన్నారు.

కోడి పందాలు ఆడుతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పోలీస్ స్టేషన్ సిఐ వై.మురళి రావు, గంగరాజు వారి సిబ్బంది కలిసి ఎస్.కోట మండలం కొత్తకోట గ్రామ శివారులో కోడి పందెం ఆడుతున్న వారిపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రెండు కోడిపుంజులను, 300 రూపాయల నగదును

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాం

ఎమ్మెల్యే అప్పల నరసయ్య



విశాలాంధ్ర-గంట్యాడ: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వము అహర్నిశలు కృషి చేసిందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు గంట్యాడ మండలంలో సిరిపురం మురపాక పెదవేమలి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొన్నారు ఆయా గ్రామాలలో ప్రజలు స్వాగతం పలికి ఎమ్మెల్యేకు పూల వర్షం కురిపించారు. ఎమ్మెల్యే అప్పల నరసయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో గజపతినగరం నియోజకవర్గము నుంచి ఎమ్మెల్యే గా అప్పల నరసయ్య అసెంబ్లీకి, పార్లమెంటు స్థానానికి బెల్లాన్ని చంద్రశేఖర్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగిం చుకొని ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి వైపు నడిపిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పి హైమావతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పి జైహింద్ కుమార్ జడ్పిటిసి వర్రి నరసింహమూర్తి మండల పార్టీ అధ్యక్షులు జాగరపు అప్పారావు వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

బీఫాం ఇచ్చేంత వరకు ప్రజల మధ్యనే ఉంటా

మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు

విశాలాంధ్ర-మాడుగుల: బీఫాం ఇచ్చేంత వరకు ప్రజలతో మమేకమై అన్ని గ్రామాలు తిరుగుతానని మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలో జంపెన గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. 2007 నుంచి టీడీపీ జెండా పట్టుకుని నియోజకవర్గ ప్రజల కోసం కష్టపడి పనిచేశానన్నారు. నియోజకవర్గ ప్రజల వెంట వెన్నుదన్నుగా ఉండేందుకుగాను తన కుటుంబాన్ని కూడా వదులుకొని పార్టీనే నమ్ముకుని ఉన్న నన్ను ఈ రోజు కొంతమంది నాయకుల మాటలు విన్న అధిష్టానం నాకు టిక్కెట్టు ఇవ్వకుండా అవమానించారన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కూడ, తన వ్యాపారాలు కుటుంబాన్ని వదులుకొని మరి నియోజకవర్గ ప్రజల కోసం, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేశానని తెలిపారు. 15 ఏళ్లకు పైగా పార్టీని నమ్ముకుని ఉన్నానని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అధికార పార్టీ నాయకులు ప్రలోభాలకు గురిచేసిన అలాంటి ప్రలోభాలకు లంగకుండా టీడీపీ పార్టీ పటిష్టతకు కృషి చేశానని చెప్పారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన చుట్టూ తిరిగితే ఫలితం లేదని, ప్రజల చుట్టూ తిరగాలి, ప్రజల వద్దనే ఉండాలని ఆదేశించడంతో, నిత్యం ప్రజలకు అంటిపెట్టుకొని ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కార దిశగా పయనించానని అన్నారు. రక రకాల సర్వేలు చేసిన అధిష్టానం ప్రజాభిప్రాయాలను పక్కనపెట్టి ఎన్నికల ముగిసిన తర్వాత అమెరికాకు పోయే వ్యక్తికి టికెట్ ఇవ్వడం దారుణమన్నారు. ప్రజల వద్దనున్న నన్ను కాదని టికెట్ కోసం పైరవీలు సాగించిన వ్యక్తికి టికెట్ ఇవ్వడం నాతో పాటు నియోజకవర్గ ప్రజలను అవమానించారన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అంటే తనకు అభిమానమని చెప్పారు. బి ఫామ్ ఇచ్చే సమయం వరకు గ్రామ గ్రామాన తిరిగి ప్రజలతో అంటిపెట్టుకొని పనిచేస్తానని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రజలకు అంటిపెట్టుకొని ఉన్న తనకు బీఫామ్ టికెట్ ఇవ్వకపోతే, అప్పుడు ప్రజల నిర్ణయం ఏ విధంగా ఉందో అలా నడుచుకుంటానని అన్నారు. ప్రజల కోసం కష్టపడిన నాకు పార్టీ అన్యాయం చేసి పైరవీలు సాగించిన వ్యక్తికి టికెట్ కట్టబెట్టిందని మాట్లాడుతూ ఒక్కసారిగా బోరున విలపిస్తూ కన్నీటి పరవంతమయ్యారు. గవిరెడ్డి రామానాయుడుకు టికెట్ ఇస్తే గెలిచే సత్తా లేదు ఎన్నికలకు వెళ్లేందుకు సొమ్ము లేదంటూ అధిష్టానానికి నమ్మబలికి తప్పుడు ప్రచారం చేశారని రామా నాయుడు సోదరుడు గవిరెడ్డి సన్యాసినాయుడు పేర్కొన్నారు. మాకు ఉన్న ఆస్తులు అన్నీ కూడా, ఎన్నికలకు సరిపడా సొమ్ము కూడా ఉందని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని చెప్పారు. ఇప్పటికైనా పునరాలోచన చేయాలని కోరారు.